అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :125 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ మంగళవారం 03 మార్చి 2026

# గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని క్షేమంగా వెనక్కి తీసుకురండి:

**గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా రప్పించేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు**

**ఆర్టీజీఎస్, ఏపీ ఎన్ఆర్టీఎస్ అధికారులతో సీఎం సమీక్ష**

**విమాన సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికుల ఇబ్బందులు**

**బాధితుల కోసం 24/7 ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు**

**విమానాశ్రయాలు తెరుచుకునే వరకు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచన**



మధ్య ప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన ఏపీ వాసులను క్షేమంగా వెనక్కి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఆర్టీజీఎస్, ఏపీ ఎన్ఆర్టీఎస్ అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. సౌదీ అరేబియా, దుబాయ్, ఖతార్, కువైట్ వంటి దేశాల్లో చిక్కుకున్న ప్రయాణికులను స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం, విదేశాంగ శాఖతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని సీఎం సూచించారు. యుద్ధం, విమాన సర్వీసుల రద్దు కారణంగా ఇబ్బందులు పడుతున్న వారిని వెంటనే గుర్తించి సహాయం అందించాలన్నారు. ఆయా దేశాల్లోని భారతీయ ఎంబసీలతో నిరంతరం టచ్‌లో ఉంటూ సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆర్టీజీఎస్, ఏపీ ఎన్ఆర్టీఎస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. గల్ఫ్ దేశాల్లోని తెలుగు వారు ఎవరూ ఆందోళన చెందవద్దని, విమానాశ్రయాలు తిరిగి తెరుచుకుని సర్వీసులు ప్రారంభమయ్యే వరకు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని చంద్రబాబు సూచించారు. ఏపీ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏపీ ఎన్ఆర్టీఎస్ కోఆర్డినేటర్ల ద్వారా అవసరమైన వారికి తాత్కాలిక వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య యుద్ధం కారణంగా విమానాశ్రయాల్లో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని రాష్ట్ర ఎన్నారై శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. బాధితుల కోసం ప్రభుత్వం 24 గంటల పాటు పనిచేసే ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్లను ఏర్పాటు చేసింది.

హెల్ప్‌లైన్ నెంబర్లు:
ఫోన్: 0863-2340678
వాట్సాప్: 85000 27678

అలాగే helpline@apnrts.com, info@apnrts.com ఈమెయిల్స్ ద్వారా లేదా https://apnrts.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా సంప్రదించి తక్షణ సహాయం పొందవచ్చని అధికారులు పేర్కొన్నారు.

# ఇరాన్ దాడిని ఖండించిన ప్రధాని

**గల్ఫ్ దేశాల అధినేతలకు మోదీ ఫోన్..**

**బహ్రెయిన్ రాజు ఖలీఫాతో భారతీయుల భద్రతపై చర్చించిన ప్రధాని**

**సౌదీ, బహ్రెయిన్‌లపై ఇరాన్ దాడిని ఖండించిన నరేంద్ర మోదీ**



అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గల్ఫ్ దేశాల అధినేతలతో అక్కడి భారతీయుల భద్రతపై చర్చలు జరిపారు. అదే సమయంలో గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులను మోదీ ఖండించారు. ఆయా దేశాధినేతలకు ఫోన్ చేసి వివరాలు కనుక్కున్నారు. సౌదీ అరేబియా యువరాజు మహ్మద్ సల్మాన్‌తో ప్రధాని మోదీ ఫోన్లో మాట్లాడారు. బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫాతో కూడా మాట్లాడారు. ఆ దేశాల్లోని భారతీయుల భద్రతపై వారితో చర్చించారు. సౌదీ అరేబియా, బహ్రెయిన్‌ల నాయకులతో చర్చల సందర్భంగా ఆ దేశాలపై ఇరాన్ దాడులను మోదీ ఖండించారు. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ప్రారంభమైనప్పటి నుంచి గల్ఫ్ దేశాల నాయకులతో ప్రధాని మోదీ నిత్యం సంప్రదింపులు జరుపుతున్నారు. ఆదివారం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో ఫోన్‌లో మాట్లాడారు. యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో కూడా మాట్లాడారు. భారతీయుల క్షేమం కోసం కృషి చేస్తున్నందుకు అల్ నహ్యాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గల్ఫ్ దేశాల్లోని పరిస్థితిని సమీక్షించడానికి ప్రధానమంత్రి భద్రతా కేబినెట్ కమిటీ నిన్న సమావేశమైంది.

# గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న ప్రవాసాంధ్రులను సురక్షితంగా తీసుకురావాలి: జగన్

**-యుద్ధ వాతావరణం కారణంగా వేలాది మంది ఆందోళన**

**-విమాన సర్వీసుల రద్దుతో ఎక్కడికక్కడ నిలిచిపోయిన ప్రయాణికులు**

మధ్య ప్రాచ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన ప్రవాసాంధ్రులను తక్షణమే సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వాన్ని కోరారు. గల్ఫ్ దేశాల్లో ఏపీకి చెందిన వేలాది మంది ఉపాధి పొందుతున్నారని, ప్రస్తుతం అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల వారి భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. అక్కడ అనిశ్చితి నెలకొనడంతో పాటు పలు విమానాశ్రయాల్లో ఆంక్షలు, విమాన సర్వీసుల రద్దు కారణంగా చాలామంది ఎక్కడికక్కడ చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గల్ఫ్ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరిపి, ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా తెలుగు వారందరినీ వెనక్కి రప్పించేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, అక్కడి వారి పరిస్థితిని ఎప్పటికప్పుడు వారి కుటుంబ సభ్యులకు తెలియజేసేందుకు రాష్ట్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నెంబర్లను అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రవాసాంధ్రుల భద్రత, వారి సురక్షిత ప్రయాణం ప్రభుత్వ బాధ్యతని, ఈ సంక్షోభ సమయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి సత్వరమే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



# రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యం

**19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రిని అయ్యా: రేవంత్ రెడ్డి**

**రాజకీయాల్లో ఎప్పుడూ ప్రజా సమస్యల పైనే గళమెత్తానన్న ముఖ్యమంత్రి**

**తన మీద కేసులు పెట్టారని, కోర్టుకు వెళ్లారని గుర్తు చేసుకున్న రేవంత్ రెడ్డి**



తాను 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రిని అయ్యానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, ఏపీసీసీ చీఫ్ షర్మిల తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తాను రాజకీయాల్లో ఎప్పుడూ ప్రజా సమస్యలపై గళమెత్తానని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ పైరవీలు చేయలేదని తెలిపారు. తన మీద అనేక కేసులు పెట్టారని, కోర్టుకు కూడా వెళ్లానని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త లక్ష్యం కూడా అదేనని అన్నారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని వ్యాఖ్యానించారు. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, రాహుల్ గాంధీ అనేక సమస్యలపై పోరాటం చేశారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో 90 శాతం సంతృప్తి ఉండాల్సిందే: సీఎం చంద్రబాబు

**ప్రజల్లో ప్రభుత్వ పనితీరుపై 80-90 శాతం సంతృప్తి ఉండాలన్న సీఎం-దీపం పథకం గ్యాస్ డెలివరీకి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు**

**రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్లలో టాయిలెట్స్ మరమ్మతులకు ఆదేశం-బాణసంచా ప్రమాదాల నివారణపై శివకాశీ వెళ్లి అధ్యయనం చేయాలని సూచన**

**రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతికి తావులేని అధికారులకే బాధ్యతలు**

రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, వివిధ శాఖల పనితీరుపై ప్రజల్లో సానుకూల దృక్పథం (పాజిటివ్ పర్సెప్షన్) పెరిగేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ నెల నుంచి ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి కనీసం 80 నుంచి 90 శాతానికి తగ్గకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వహించకూడదని సీఎం హెచ్చరించారు. ముఖ్యంగా పెన్షన్ల పంపిణీలో ఇంకా లోటుపాట్లు ఉన్న 'స్వర్ణ' గ్రామాలు, వార్డులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అట్టడుగు స్థానంలో ఉన్న ప్రాంతాల్లో కూడా పంపిణీ సమర్థంగా జరగాలన్నారు. అలాగే, దీపం పథకం కింద అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీకి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజారవాణాపై సమీక్షిస్తూ.. ఆర్టీసీ బస్సు సర్వీసులు బాగానే ఉన్నప్పటికీ, బస్టాండ్లలో మౌలిక వసతులు అంతంతమాత్రంగానే ఉన్నాయని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా పుంగనూరు, వెంకటగిరి, పెనుకొండ, ప్రొద్దుటూరు, ఎమ్మిగనూరు, శ్రీకాళహస్తి బస్టాండ్లలో తాగునీరు, టాయిలెట్స్, ఫ్యాన్స్, సీటింగ్ ఏర్పాట్లపై ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ప్రస్తావించారు. ప్రయాణికుడు బస్టాండ్‌కు వచ్చిన దగ్గరి నుంచి గమ్యస్థానం చేరేవరకూ ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలని, రాష్ట్రంలోని అన్ని బస్టాండ్లలో టాయిలెట్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరుస ప్రమాదాల నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. బాణసంచా పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవాలో తెలుసుకునేందుకు తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖ పనితీరుపై చర్చిస్తూ... స్లాట్ బుకింగ్, డిజిటల్ సేవలపై ప్రజల్లో సంతృప్తి ఉందని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, అవినీతికి ఆస్కారం లేకుండా రాష్ట్రంలోని మొత్తం 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిజాయతీ కలిగిన అధికారులకే బాధ్యతలు ఇవ్వాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి 'వాట్సాప్ మనమిత్ర' సేవలను నూటికి నూరు శాతం వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అన్ని శాఖల పనితీరు మెరుగుపరుచుకునేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.





# అమరేశ్వరికు నివాళులర్పించినజనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**-జనసేనాని ఆశయాల కోసం పోరాడిన ధీరవనిత అమరేశ్వరి**

**-అమరేశ్వరి మరణం జనసేన కుటుంబానికి తీరని లోటు**

**-నివాళులు అర్పించిన జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**-అమరేశ్వరి కుమార్తె లక్ష్మి ప్రసన్న చదువు బాధ్యతను తాను తీసుకుంటానని బాలాజి హామీ**

విజేత చిలకలూరిపేట



జనసేన పార్టీ సిద్ధాంతాలను నమ్మి, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసిన నిబద్ధతగల వీరమహిళ, యడ్లపాడుకు చెందిన చెమిటిగంటి అమరేశ్వరి అకాల మరణం జనసేన కుటుంబానికి తీరని లోటని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె, సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. అమరేశ్వరి మరణవార్త తెలిసిన వెంటనే పెంటేల బాలాజి తన హైదరాబాద్‌లో నుంచి హుటాహుటిన యడ్లపాడులోని ఆమె నివాసానికి చేరుకున్నారు. ఆమె భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పార్టీ కార్యకర్తలు, అభిమానులు కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం పెంటేల బాలాజి మాట్లాడుతూ.. "అమరేశ్వరి కేవలం ఒక కార్యకర్త మాత్రమే కాదు, జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయాలను ఊరూరా తీసుకెళ్లిన ధీరవనిత అని, చిలకలూరిపేట నియోజకవర్గంలో, ముఖ్యంగా యడ్లపాడు మండలంలో పార్టీ కార్యక్రమాల్లో ఆమె చురుకైన పాత్ర పోషించేవారని గుర్తు చేసుకున్నారు. గుంటూరు మిర్చి యార్డ్ వైస్ ప్రెసిడెంట్ బిట్రగుంట మల్లికా కూడా అమరేశ్వరికి నివాళులు అర్పించి మాట్లాడుతూ మహిళా చైతన్యం కోసం ఆమె పడిన తపన ఎందరికో స్ఫూర్తిదాయకమని, ఆమె మరణం పార్టీకి ఒక బలమైన గొంతుకను కోల్పోయినట్లయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. అమరేశ్వరి కుటుంబ సభ్యులను పరామర్శించిన బాలాజి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్ట సమయంలో జనసేన పార్టీ ఆమె కుటుంబానికి అండగా ఉంటుందని,. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆమెకు మనమిచ్చే ఘన నివాళి చెప్పారు. ఈ సందర్భంగా అమరేశ్వరి కుమార్తె లక్ష్మి ప్రసన్న చదువు బాధ్యతను తాను తీసుకుంటానని, ఎంతవరకు చదువుకుంటే అంతవరకు చదివిస్తానని హామీ ఇచ్చారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ దేవుడు వారి కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో యడ్లపాడు మండల నాయకులు, నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు అందరూ తుది వీడ్కోలు పలికారు.

# చిలకలూరిపేటలో అర్ధరాత్రి పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**నేడు ఆర్డీవో సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో తనిఖీలు**

విజేత చిలకలూరిపేట

దీపావళి పండుగ వేళ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. చిలకలూరిపేట మండలం పాత జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న పసుమర్రు, బొప్పిడి పరిధిలోని బాణసంచా దుకాణాలను అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో అడిషనల్ ఎస్పీ నిరంజన్, నరసరావుపేట డిఎస్పి హనుమంతరావు సంయుక్తంగా తనిఖీ చేశారు. నిబంధనల అమలుపై పోలీసులుతనిఖీల్లో భాగంగా అధికారులు దుకాణాల్లోని నిల్వలను, అనుమతి పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "జిల్లా స్థాయి అధికారులు, ఆర్టీవో సిబ్బందితో కలిసి పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తాం. అనుమతి పొందిన దానికంటే ఎక్కువ సరుకు నిల్వ ఉంచినా, భద్రతా నిబంధనలు పాటించకపోయినా కఠిన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. ఇటీవల కాకినాడలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈ ముందస్తు చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు.







అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల అసహనం అయితే, తనిఖీల విషయంలో క్షేత్రస్థాయి అధికారుల తీరుపై స్థానిక ప్రజలు పెదవి విరుస్తున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే అధికారులు హడావిడి చేస్తున్నారని, సాధారణ సమయంలో పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫైర్ సేఫ్టీ విషయంలో సంబంధిత అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తూతూమంత్రంగా ఫైర్ సేఫ్టీ.. పట్టణ ప్రజల డిమాండ్

చాలా దుకాణాల్లో కనీస ఫైర్ సేఫ్టీ ఎక్విప్‌మెంట్ లేదని, ఉన్నచోట కూడా కేవలం పైపులు అమర్చి 'తూతూమంత్రం'గా కానిచ్చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బాణసంచా గోదాములను, దుకాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, నిబంధనల ప్రకారం ఫైర్ సేఫ్టీ నార్మ్స్ అమలయ్యేలా చూడాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా కఠినంగా వ్యవహరించాలని పట్టణ ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



# స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో విద్యార్థులకు భోజనాలు పంపిణీ



విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : స్థానిక స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో మోటమర్రి వీరబాబు ఆదిలక్ష్మి దంపతుల ద్వితీయ కుమారుడు సాత్విక్ దుర్గారావు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు భోజనాలు పంపిణీ చేశారు. ఈ భోజనాల కార్యక్రమానికీ ముఖ్యఅతిథిగా సిహెచ్సీ చైర్మన్ వాగు రాజేష్ భోజనాలును ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఆశ్రమంలో విద్యార్థులకు వీరబాబు దంపతులు భోజనాలను ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. అలాగే ఎవరైనా పెళ్లిరోజు,పుట్టినరోజు జరుపుకునే వారు వృధాగా ఖర్చులు చేయకుండా భోజనాలు ఏర్పాటు చేయడం వల్ల మనసుకు తృప్తిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాతి కింద సతీష్,నరసింహా,సిరి ఫాస్ట్ ఫుడ్ కృష్ణ,బుజ్జి,శ్రీను,డొక్కా సీతమ్మ సేవా సమితి సభ్యులు,కుటుంబ సభ్యులు, ఆశ్రమం వార్డెన్,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతరావుకు నివాళు లర్పించి, న మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



విజేత బల్లికురవ

యడ్లపాడు ఎస్సై తాళ్లూరి శివరామకృష్ణ తండ్రి హనుమంతరావు ఇటీవల స్వర్గస్తులైనారు. ఈరోజు బాపట్ల జిల్లా బల్లికురవ గ్రామంలోని వారింటికి వెళ్లి, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ...

# టైలర్ సంఘం అధ్యక్షుడు రాజుకు ఘన సన్మానం



విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : ఇటీవల ఏలేశ్వరం మండల టైలర్స్ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కోరాడ రాజును కాకినాడ జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి సుంకర రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రాజు మాట్లాడుతూ సన్మానించడం చాలా సంతోషంగా ఉందని,మండలంలో ఉన్న టైలర్స్ కు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అందేలా కృషి చేస్తానన్నారు. అలాగే ఆపదలో ఉన్న టైలర్స్ ను యూనియన్ తరపున ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్సార్సీపీ అధికార ప్రతినిధి సుంకర రాంబాబు,తాళ్లపూడి వీరబాబు,వంగలపూడి రమణ,పేకేటి ప్రకాశం,కంది వీరబాబు,నడిమింటి కృష్ణ,గెద్ద శ్రీను,బొచ్చ వెంకటేశ్వరావు,అడపా శేషగిరి, బర్లంకి రాజు, అంకంరెడ్డి రాజా,చందక సుధ తదితరులు పాల్గొన్నారు



# కె ఎస్ ఎస్ సర్వేలో అర్హులందరికీ చేరుతున్న సంక్షేమ ఫలాలు

**మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి**

విజేత,రామకుప్పం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం అమలు చేసిన కే ఎస్ ఎస్ సర్వేల ద్వారా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సమకూర్తాయని మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు సోమవారం రామ్ కుప్పం పంచాయతీ 69 బూత్ నెంబర్లు ఇంటింటా తిరిగి కె ఎస్ ఎస్ సర్వేను నిర్వహించారు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతున్నాయా అంటూ ఆరా తీశారు అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందకపోవడంతో కె ఎస్ ఎస్ సర్వే ద్వారా ఆ కుటుంబానికి లబ్ధి చేకూతున్నట్లు చెప్పారు మండలంలో ఈ కార్యక్రమాన్ని ఇంటింటా తిరిగి వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు సకాలంలో కె ఎస్ ఎస్ సర్వేను పూర్తి చేసి పార్టీ అధిష్టానం మేరకు కుప్పం పార్టీ కార్యాలయంలో సమకూర్చుతున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబంలో నెలకొన్న సమస్యకు పరిష్కారం లభిస్తుందంటూ తెలిపారు ఈ కార్యక్రమంలో కుప్పం ఏరియా కమిటీ డైరెక్టర్ ఆర్ విజయ్ కుమార్ రెడ్డి మాజీ ఎంపీటీసీ అల్లి శీన, మండల ఎస్సీ సెల్ఫ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బూత్ కమిటీ కన్వీనర్ చలపతి, టిడిపి ముఖ్య నేత మనీ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# దళితుల అభ్యుదయమే జనసేన లక్ష్యం -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:

దళితుల అభ్యుదయమే లక్ష్యంగా జనసేన పార్టీ పనిచేస్తుందని, ఎస్సీ, ఎస్ టీ వర్గాలందరూ పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరచాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు.

జనసేన "ఉద్యమి "సభ్యత్వ నమోదు కార్యక్రమం 31,32 వార్డు లలో సోమవారం నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలి వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ మేరీ కుమారి కుటుంబ సభ్యులతో పాటు 40 మంది జనసేన పార్టీ లో చేరారు. ఎమ్మెల్యే బొలిశెట్టి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత వైసిపి ప్రభుత్వం దళితుల కు చేసిన అన్యాయం గుర్తించాలన్నారు. ఎస్ సి,ఎస్ టీ సబ్ ప్లాన్ నిధులను మళ్ళించి అభివృద్ధి లేకుండా చేశారని, విదేశీ విద్యకు దూరం చేశారని విమర్శించారు. కుల,మతాలకు అతీతంగా పేద గొప్ప బేధ భావం లేకుండా ప్రతి ఒక్కరి అభ్యుదయమే పవన్ కళ్యాణ్ సిద్ధాంతమని, ఆయన నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. రాజకీయాలలో పార్టీలు మారడం సహజమని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయటానికి కట్టుబడి ఉండాలని అన్నారు. శీలి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో



సరైన గుర్తింపు లేదని, దళితులకు అన్యాయం జరుగుతుందని గుర్తించి వైసిపి పార్టీని విడిచి జనసేన పార్టీలోకి చేరామని అన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధికి, పవన్ కళ్యాణ్ ఆశయాలకు దళితుల నుంచి అండగా ఉండాలనే ఉద్దేశంతో పార్టీలో చేరామన్నారు. దళితులకు జనసేన పార్టీ మాత్రమే న్యాయం చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పై బోయిన రఘు, రామిశెట్టి సురేష్ పాల్గొన్నారు

# నిరుపేద వృద్ధులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ



విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : పట్టణములోని కొంతమంది నిరుపేద వృద్ధులకు భోజనం ప్యాకెట్లను సంఘం సత్యనారాయణ జ్ఞాపకార్ధంగా భార్య కుమారి వివేకానంద సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ కుమారులు చంద్రశేఖర్,వీరబాబు,దుర్గాచక్రం, వివేకానంద సేవా సమితి సభ్యులు పెండ్యాల రాజు,నెమ్మాది బుజ్జి బాబు,పెండ్యాల రాజ్ కుమార్,వాతాడ డేవిడ్ రాజు,బోడపాటి లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రసన్న పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి ఆలయంలో ఘనంగా శివ పార్వతులకు కళ్యాణోత్సవం

రామసముద్రం మార్చి 2విజత



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని దిగువ పేటలో కొలువైన శ్రీ ప్రసన్న పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా సోమవారం ఆలయఅర్చకులు బాలాస్వామి అర్చకులబృందంచే వేద మంత్రోచ్చారనలు, వాయిద్యాదలమధ్య స్వామి వారికి కళ్యానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేకాలు, అర్చన లు నిర్వహించి. స్వామి వారిని భక్తులకు దర్శనం కల్పించి తీర్థ ప్రసాధాలు అందజేశారు. రాత్రి కళ్యానోత్సవం ఉభయదారులు గబ్బురి గిరిజమ్మ హరినాథయ్య శెట్టి, గబ్బురి దీపిక, గబ్బురి బధిరీనాథ్ ఉభయదారులచే అన్న దానం నిర్వహించారు.

# పవన్ రాకతో ప్రగతి బాట

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



విజేత, (పెంటపాడు) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాకతో గ్రామాలు ప్రగతి బాట పట్టాయని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ పెంటపాడు మండలం పెంటపాడులో జనసేన ఉద్యమి సభ్యత్వ సోమవారం నిర్వహించిన జనసేన పార్టీ సభ్యత్వ ఉభయ గోదావరి జిల్లాల కోఆర్డినేటర్ కసిరెడ్డి మధులత ఆధ్వర్యంలో నిర్వహించిన నమోదు కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. గ్రామాలను అపూర్వ రీతిలో అభివృద్ధి బాట పట్టించిన పవన్ కళ్యాణ్ కు ప్రతి గ్రామం మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైసిపి హయాంలో గ్రామాల్లో అభివృద్ధి లేక,సర్పంచులకు గౌరవం లేక అనే ఇబ్బందులు పడ్డారన్నారు. పెద్ద సంఖ్యలో సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామాలు అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో జనసేన పార్టీలో చేరారని తెలిపారు. పవన్ గురించి ఎంత చెప్పినా మంచి పనులే ఉంటాయన్నారు.జగన్ గురించి ఎంత చెప్పినా అవినీతి తప్ప చెప్పుకోవడానికి మరొకటి లేదని ఎద్దేవా చేశారు. వాన్ పిక్ భూములు వేల ఎకరాలు కబ్జా చేశారని, సరస్వతీ పవర్, భారతి సిమెంట్, లిక్కర్ స్కాం ఇలా చెప్పుకుంటూ పోతే జగన్ కు అవినీతి చరిత్ర తప్ప మరోకటి లేదన్నారు. మంచిని ప్రోత్సహిస్తే మరింత మంచి జరుగుతుందని ఈ విషయం లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సభ్యత్వ కార్యక్రమం ప్రారంభానికి ముందు రూ.2 కోట్లు పవన్ సొంత నిధులు ఇచ్చారని, అనేక విధాలుగా ఆర్థిక సహకారం అందిస్తున్నారని చెప్పారు. జగన్ ఏనాడైనా తన సొంత సొమ్ము ఒక్కరూపాయి కార్యకర్తలకు కానీ,ప్రజలకు కానీ ఇచ్చారా అని ప్రశ్నించారు. అభివృద్ధి లో పవన్ ఆదర్శ వంతంగా పనిచేస్తున్నారన్నారు. కొండకోనల్లో నివసించే గిరిజనుల కోసం దుర్గమ ప్రదేశాల్లో పాదయాత్ర చేసి అపూర్వ రీతిలో అభివృద్ధి చేశారని అన్నారు. రాష్ట్రంలో 13,300గ్రామాల్లో పల్లె పండుగ చేసిన ఘనత పవన్ కు దక్కిందని, ఇది ఆయన పాలనా దక్షతకీ నిదర్శనమని అన్నారు. ఇవన్నీ వివరించి ప్రజలకు అవగాహన కలిగించాలని జనసైనికులను కోరారు. సభ్యత్వం రుసుము ప్రతిరూపాయి కార్యకర్తల సంక్షేమనికి వినియోగిస్తారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు జనసేన పార్టీ పరంగా రూ.40కోట్లు కార్యకర్తల సంక్షేమనికి వెచ్చించిందని అన్నారు.పెంట పాడు అభివృద్ధి కి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తానని తెలిపారు.సభ్యత్వ నమోదులో పెంటపాడు కు ప్రధమ స్థానం కోసం కృషి చేస్తున్న వీర మహిళ మధులత బృందం, సర్పంచ్ చంద్ర కళ, లక్ష్మణ రెడ్డి, హరనాధ్, రమణ, దాసరి శ్రీనివాస్ తదితర జనసైనికులను అభినందించారు. జనసేన పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా, పవన్ వ్యక్తి గతంగాచేస్తున్న మంచిని ధైర్యంగా చెప్పి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను కోరారు. పుల్లా బాబి, కసిరెడ్డి మధులత, కట్టుపోయిన కృష్ణ ప్రసాద్, చాపల రమేష్, కొవ్వూరి లక్ష్మారెడ్డి, మైలవరపు పెద్దబాబు పాల్గొన్నారు.

# జనసేన పార్టీకి సహకరించండి


## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రజలకు మేలు చేసే జనసేన పార్టీకి ప్రతి ఒక్కరు సహకరించాలని శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. స్థానిక జనసేన కార్యాలయం లో సోమవారం జనసే న"ఉద్యమి" సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు మేలు చేసే విధంగా జనసేన సభ్యత్వ కార్యక్రమం రూపొందించారన్నారు. సభ్యత్వాల ద్వారా వచ్చే సొమ్ముకు మరో రెండు కోట్ల రూపాయలు జత చేసి కార్యకర్తల సంక్షేమం కోసం వినియోగిస్తారని చెప్పారు. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుకు పెద్దఎత్తున స్పందన లభిస్తుందన్నారు. రెండు రోజుల్లోనే రెండు లక్షలకు పైగా జనసేన సభ్యులుగా చేరారని తెలిపారు. పవన్ చేస్తున్న మంచి కార్యక్రమాల పట్ల లక్షలాది మంది ఆకర్షితులవుతున్నారని అన్నారు. తేహేల్గాం బాంబు దాడి ఘటనలో బాధితులైన కావలికి చెందిన కుటుంబానికి రూ.50 లక్షలు ఆర్థిక సహకారం అందజేశారని ఆయన గుర్తు చేశారు. కార్యకర్తలకు ఎక్కడ ఎలాంటి ఆపద వచ్చినా పార్టీ ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు.ఈ రోజు కార్యక్రమం లో తాడేపల్లిగూడెం పట్టణంలోపనిచేస్తున్న అంబులెన్స్ డ్రైవర్లు జనసేన సభ్యత్వం స్వీకరించటం అభినందనీయమన్నారు. వీరందరికీ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలనీ కోరారు. నిస్వార్ధంగా ప్రజల కోసం పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి భారీ మద్దతు లభిస్తోందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తన పల్లి కాశీ, పుల్లా బాబి, నీలపాల దినేష్, మద్దాల మణికుమార్, చాపల రమేష్, పాలూరి వెంకటేశ్వర రావు, పై బోయిన వెంకటరామ య్య పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలి..

## - ఇన్చార్జి ఆర్డీవో గ్లోరియా



రేపల్లె
రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రేపల్లె నందు ఇన్చార్జి రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా అధ్యక్షతన సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగినది సదరు కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు ఇంచార్జ్ ఆర్డిఓ తెలిపారు
నగరం మండలం అల్లపర్రు గ్రామ నివాసి అయిన కాగిత బుల్లయ్య అనువారు వారి పేరు మీద ఇన్కమ్ టాక్స్ కడుతున్నట్లు ఫిర్యాదు చెప్ప చూపబడుతున్నదని తను ఏ విధమైన ఇన్కమ్ టాక్స్ కట్టడం లేదని కావున తన పేరు మీద చూపెడుతున్న ఇన్కమ్ టాక్స్ ను రద్దు పరచవలసినదిగా కోరుతూ కొల్లూరు మండలం పోతార్లంక గ్రామ నివాసి అయిన యార్లగడ్డ హేమచంద్ర బాబు అనువారు పోతారులంక గ్రామం నందు తన భూమి కలదని తన భూమిని ఆన్లైన్ నందు నమోదు చేయవలసిందిగా కోరుతూ . రేపల్లె మండలం బేతపూడి గ్రామ నివాసి ఏన చీకటి బులుకోటయ్య అను వారు సింగుపాలెం గ్రామం నందు తన భూమి కలదని తన భూమి ఆన్లైన్ నందు నమోదు కాబడినదని పటదారు పాసుపుస్తకం ఇంతవరకు వచ్చి ఉండలేదని కావున సదర పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయవలసినదిగా కోరుతూ . రేపల్లె మున్సిపాలిటీ నుండి దామర్ల శ్రీనివాసరావు అనువారు తనకు అరవపల్లి గ్రామం నందు భూమి కలదని తన భూమిని కొలిచి హద్దులు చూపించవలసినదిగా కోరుతూ రేపల్లె మున్సిపాలిటీ నందు తన ఇంటిని వేసిన స్థలము కలదని తన ఇంటిని వేసిన స్థలము ఆక్రమణలకు గురికాబడినదని కావున తన ఇంటిని వేసిన స్థలమును కొలిచి హద్దులు చూపించవలసినదిగా కోరుతూ
మొత్తం ఐదు అర్జీలు వచ్చినట్లు ఇన్చార్జి ఆర్డీవో గ్లోరియా తెలిపారు వీటిని ఆయా సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులకు సమస్యల పరిష్కార నిమిత్తం పంపడం జరిగిందని ఆమె తెలిపారు

# చలో విజయవాడ జయప్రదం చేయండి

## -ఏపీడబ్ల్యుజేఎఫ్ పిలుపు

విజేత జీలుగుమిల్లి



జర్నలిస్టుల సమస్యలపై యూనియన్కి అతీతంగా పరిష్కారానికి కృషి చేస్తున్న ఏపీ డబ్బులు జేయఫ్. ఏపీ బ్రాడ్కాస్టింగ్ సంయుక్తంగా మార్చి 4న నిర్వహిస్తున్న చలో విజయవాడ జయప్రదం చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ వి అప్పారావు జిల్లా కమిటీ సభ్యులు బొంతు రామారావు పిలుపునిచ్చారు సోమవారం వారు ప్రకటన విడుదల చేశారు జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని. జర్నలిస్టు సమస్యలపై ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక లేబర్ కోళ్లు జర్నలిస్టులకు నష్టం చేయగా ఉన్నాయని వాటిని వెంటనే రద్దు చేయాలని తదితర సమస్యల పరిష్కారానికి చలో విజయవాడ తలపెట్టినట్లు తెలిపారు. చలో విజయవాడలో భాగంగా భారీ ప్రదర్శన సభ జరగనుందని. సభకు ఇద్దరు మంత్రులు రానున్నారని విలేకరి మిత్రులంతా పెద్ద ఎత్తున ర్యాలీకి హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు చలో విజయవాడ బయలుదేరే జర్నలిస్టు మిత్రులంతా ఉదయం 7:00 కల్లా జంగారెడ్డిగూడెం చేరుకోవాలని అక్కడ వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు ప్రకటన విడుదల చేసిన వారిలో జిల్లా కమిటీ సభ్యులు బొంతు రామారావు పోలవరం నియోజకవర్గం అధ్యక్షులు కొప్పుల చిన్న సాయి మండల అధ్యక్షులు చిట్టి బొమ్మ శ్రీను తదితరులు ఉన్నారు

# అంగన్వాడీలకు అండగా కూటమి ప్రభుత్వం

## -పొత్తూరి రామరాజు



విజేత,( నరసాపురం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు స్పష్టం చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల వేతనాలను చరిత్రలో తొలిసారిగా రెండుసార్లు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించినప్పటికీ, కూటమి ప్రభుత్వం ఉద్యోగుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోందని ఆయన చెప్పారు.
ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించినట్లు రామరాజు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాల కోసం రూ. 86.68 లక్షలు విడుదల చేయడంతో పాటు, ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టినట్లు పేర్కొన్నారు. సుమారు 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్ వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ. 75 కోట్ల వ్యయంతో 5+ స్మార్ట్‌ఫోన్లను అందించి సేవల వేగాన్ని పెంచామని, దీనివల్ల కేంద్రాల హాజరు శాతం 70 నుండి 96 శాతానికి పెరిగిందని వెల్లడించారు. దశాబ్దాల కాలంగా అంగన్వాడీలు ఎదురుచూస్తున్న గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేస్తూ 2025 బడ్జెట్‌లో రూ. 20 కోట్లు కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయమని ఆయన అభివర్ణించారు. అంగన్వాడీ కేంద్రాలకు టీవీలు, ఆర్వో ప్లాంట్లు, ఇండక్షన్ స్టవ్‌లు, వంట పాత్రలు, ఆటవస్తువులను సమకూర్చడంతో పాటు, వేసవిలో ఉపాధ్యాయులకు, ఆయాలకు 15 రోజుల సెలవులను మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తూ, అక్కడి కార్యకర్తలకు టీచర్లుగా పదోన్నతి కల్పించి, కొత్తగా మరో 5,000 మంది సహాయకులను నియమించే ప్రక్రియ చేపట్టినట్లు వివరించారు. అంగన్వాడీల తొమ్మిది ప్రధాన డిమాండ్లను ఇప్పటికే పరిష్కరించామని, వేతనాల పెంపు అంశంపై కూడా ప్రభుత్వం సానుకూలంగా పనిచేస్తోందని రామరాజు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, పాలూరి నరసింహారావు బాబ్జి, కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, అధికారి అనంతరామారావు, పొన్నాల నాగబాబు, సంకు భాస్కర్ నాయుడు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాపట్లలో లిక్కర్ పాలసీపై సమగ్ర దర్యాప్తు చేయాలి - బీజేపీ డిమాండ్.

బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె
20192024 మధ్య కాలంలో జగన ప్రభుత్వం అమలు చేసిన మద్యం పాలసీపై సమగ్ర విచారణ చేపట్టాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బాపట్ల జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు బాపట్ల జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రం అందజేశారు.
బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి కొక్కిలి గడ్డ శ్రీనివాస రాజు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో (20192024) అమలు చేసిన లిక్కర్ పాలసీ కారణంగా రాష్ట్రానికి భారీగా ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆరోపించారు. పాలసీలో పారదర్శకత లేకపోవడం, ప్రైవేట్ కంపెనీలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల వేల కోట్ల రూపాయల నష్టం జరిగిందని పేర్కొన్నారు.ఎస్ఐటీ నివేదికలో వెల్లడైన అంశాలను ప్రజలకు పూర్తిగా వెల్లడించాలని ఆయన కోరారు. ఎస్ఐటీ పరిశీలనలో సుమారు 305 పేజీల ఫైల్ నోట్ ఉన్నట్లు, దాదాపు రూ.3,200 నుంచి రూ.3,500 కోట్ల వరకు 'బెనిఫిట్ ఆఫ్ డౌట్' పేరిట అక్రమాలు జరిగినట్లు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ఇందులో సుమారు 90 శాతం వాటా వారికే చేరిందనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు.అంతేకాకుండా, ఈ వ్యవహారంలో సంబంధిత అధికారులపై, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, దోషులను శిక్షించి ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. లిక్కర్ లోటు, బార్ టాక్స్ మరియు డిస్టిలరీ ఒప్పందాలపై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు నిజాలు వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వోదయ బాలుర ఉన్నతపాఠశాల 67 వ వార్షికోత్సవం

## -పూర్వ ప్రాభవం తీసుకువచ్చేలా శ్రమిస్తాం ,- ప్రభుత్వం అండగా నిలిస్తే

కావలి,

కావలి తథాగతుడు,విశ్వోదయ రూపశిల్పి,డా . దొడ్లరామచంద్రారెడ్డి1951-52వ సంవత్సరం స్థాపించిన గొప్ప విద్యాసంస్థ అయిన 'విశ్వోదయ'మహా వృక్షం లో ఒక కొమ్మ గా 1958 నుండి వికసించిన విశ్వోదయ బాలుర పాఠశాల 2008 సంవత్సరంలో స్వర్ణోత్సవాలను ఘనంగా జరుపుకుంది. నేడు,67వవార్షికోత్సవం నిర్వహించారు .వార్షికోత్సవ సభకు పాఠశాల కరెస్పాండంట్,వై. విజయశంకర్ రెడ్డిఅధ్యక్షత వహించారు.కావలి మునిసిపల్ కమీషనర్ జి . శ్రావణ్ కుమార్ , ప్రముఖ వైద్యులుడా ఏ.ఉమాచంద్ ముఖ్య అతిథులుగా విచ్చేసి తమదైన సందేశం ఇచ్చారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుకు, విశ్వోదయ వంటి ఆదర్శ పాఠశాల లో చదువుకు ఎంతో తేడా ఉంటుందని ,సువిశాలమైన ప్రాంగణంలో రూపుదిద్దుకున్న ఈ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య తోపాటు,విశాలమైన క్రీడామైదానాల్లో సుశిక్షితులైన వ్యాయామ ఉపాధ్యాయులు శరీరానికి అత్యంత అ వసరమైన క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నారని, చదువుతోపాటు సహ విద్యాంశాల్లో కూడా విద్యార్థుల ప్రతిభను వెలికితీసేలా ఉపాధ్యాయ శిక్షణ పొందియున్న ఉపాధ్యాయులు తమ శ్రద్ధాసక్తులను చూపిస్తారని అన్నారు.విశ్వోదయ పాఠశాల విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసించడం ఒక అదృష్టంగా భావించాలన్నారు,ప్రభుత్వం ఎయిడెడ్ విద్యా సంస్థలను ప్రోత్సహించేలా పదవీవిరమణ చేసి వెళ్లిన ఉపాధ్యాయుల స్థానంలో ఖాళీలను వెంటనే భర్తీ చేస్తే ఒకనాడు నూరు శాతం ఉత్తీర్ణత , రాష్ట్రంలో ప్రథమ స్థానంలో లో నిలిచిన విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలపునర్వైభవాన్ని తీసుకురాగల శక్తి సామర్థ్యాలు ఉపాధ్యాయులకు ఉన్నాయని సభలో వక్తలుగా పాల్గొన్న , పూర్వపు ప్రధానోపాధ్యాయిని, చాకలకొండ శారద, సామాజిక కార్యకర్త,ఎం. మాలకొండారెడ్డి పేర్కొన్నారు.పాఠశాల గత విద్యా సంవత్సరంలో ప్రథమునిగా నిలిచిన విజయ్ కుమార్ కు వితరణశీలులైన ఎందరో దాతలు ఇచ్చిన కాష్ ప్రైజ్ లనుడా.ఉమాచంద్ ,విజయశంకర్ రెడ్డి అందించారు.వార్షికోత్సవం సందర్భంగా జరిగిన క్రీడా పోటీలు, సహవిద్యాంశాల పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. విద్యార్థులతోపాటు ,సిహెచ్ బ్రహ్మయ్య ( గణిత ఉపాధ్యాయుడు) తెలుగు ఉపాధ్యాయుడు టి. హరికృష్ణ ప్రదర్శించిన ఏకపాత్రాభినయనలు , విచిత్ర వేషధారణలు,గార్ధ బాండశీ నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి!

సినీ రికార్డింగ్ డాన్సులు కాకుండాజానపద నృత్యాలు భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా ఉండటం విశ్వోదయ పాఠశాల ప్రత్యేకత,

ప్రధానోపాధ్యాయులు శ్రీ ద్వారకానాథ చౌదరి పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు . పూర్వ విద్యార్థులు తమ పాఠశాలకు అందించిన





సౌకర్యాలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వచ్చే విద్యా సంవత్సరంలో పదవీ విరమణ చేయబోతున్న గ్రేడ్1 హిందీ పండిట్ గోవిందుకళ్యాణికి ఘనంగా సత్కారం జరిగింది. దుశ్శాలువతో పూలమాలలతో తమ అభిమానం చాటుకున్నారు.సభ "విశ్వోదయ రూపశిల్పి,డా.డి ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి , జ్యోతి ప్రజ్వలనం తో ప్రారంభమైంది,సాంస్కృతిక కార్యక్రమాలు తర్వాత విద్యార్థులందరకు విందు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ఇంకా తల్లి తండ్రులు, పురప్రముకులు హాజరై కార్యక్రమం విజయవంతం చేశారు.

# గ్రామీణ ఉపాధి హామీ పనికి 125 రోజులు పని దినలుకు ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలి.

## -ఎంపిడిఓ, సురేష్, ఏ పి ఓ, అబ్దుల్లా.



ఉలవపాడు, అమరావతి జ్యోతి, ని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఫేస్ స్కాన్ అప్లికేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ పి ఓ అబ్దుల్లా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అక్రమాలకు ప్రభుత్వం ఆనకట్ట వేసింది . గ్రామీణ ఉపాధి హామీ పని ఉదయం 6 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు జరుగుతుంది.పని మొదలుపెట్టే సమయంలో ఫేస్ స్కాన్ ఒకసారి తీయబడుతుంది. మరల తిరిగి పని ముగించే సమయానికి మరోసారి ఫేస్ స్కాన్ తీయబడుతుంది. అంతేకాకుండా గ్రామీణ ఉపాధి హామీ పనికి వచ్చు వారందరు తప్పకుండా ఈ కేవైసీ చేయించుకోవాలి. ఈకేవైసీ మీరు ఫీల్డ్ అసిస్టెంట్లు దగ్గర చేయించుకోవాలి. ఈ ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఏపీఓ అబ్దుల్లా, మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# శ్రీసాయి మాధవికి "స్త్రీ శక్తి "పురస్కారం

## -విజయవాడ విశ్వసాహితి ఆధ్వర్యంలో....



కావలి,

కావలికి చెందిన శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ పొన్నగంటిమాధవి కి ఆదివారం విజయవాడలో విశ్వసాహితీ సేవా సంస్థ "స్త్రీ శక్తి "పురస్కారాన్ని అందజేసింది.మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో వివిధ రంగాలకు చెందిన మహిళలను స్త్రీశక్తి పురస్కారంతో అభినందించిన క్రమంలో నెల్లూరు జిల్లా కావలికి చెందిన పొన్నగంటి మాధవి కి పురస్కారాన్ని విశ్వసాహితి వ్యవస్థాపకురాలు రమావతి, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ గజల్ శ్రీనివాస్ ,రచయిత రంగిశెట్టి తెలంగాణ మహిళ నేత ఆంజనీ కుమారి ఆధ్వర్యంలో అందజేసింది. గత కొద్ది సంవత్సరాలుగా కావలి పట్టణంలో స్త్రీ సాధికారిత సాధనలో మాధవి చేస్తున్న కృషికి ప్రత్యేకంగా ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు రమావతి తెలిపారు. దాదాపు వెయ్యి మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వడంతో పాటు అరులైన పేద మహిళలకు వివిధ సేవా సంస్థల సౌజన్యంతో దాదాపు 600 మంది మహిళలకు ఉచితంగా మిషన్లు కూడా మాధవి అందజేయడం అభినందనీయమని ఇలాంటి మహిళలకు తమ వంతు ప్రోత్సాహం ఇవ్వాలని ఆలోచనతో రాష్ట్రస్థాయిలో స్త్రీ శక్తి పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ పురస్కారం అందచేస్తూ మాధవి లాంటి మహిళా మణులను ఏరి కోరి అవార్డు అందచేయడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న తమలాంటి మహిళలను పురస్కారానికి ఎంపిక చేసి ప్రోత్సహిస్తున్న రమావతి సేవలు మరువలేనివని తమ ధన్యవాదాలు తెలియజేశారు.

# కడియం ప్రెస్ క్లబ్ కార్యాలయ స్థలం కేటాయింపుకు ఎమ్మెల్యే గోరంట్ల హామీ.....



కడియం

కడియం మండలం వేదికగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్ట్ లు నూతనంగా ఏర్పడిన కడియం ప్రెస్ క్లబ్ కు మూడు సెంట్లు స్థలం కేటాయిస్తానని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి , ఎంపీపీ వెలుగుబంటి సత్య వరప్రసాద్ లు హామీ ఇచ్చారు. సోమవారం కడియం మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతనంగా ఏర్పడిన కడియం ప్రెస్ క్లబ్ గురించి సీనియర్ జర్నలిస్ట్ అర్జున్ ప్రకటన చేశారు. . శర వేగంగా అభివృద్ధి చెందుతున్న కడియం మండలంలో పాత్రికేయ సమావేశాలు నిర్వహించుకోవడానికి తగిన కార్యాలయం లేదని ఈ సందర్భంగా అర్జున్ సభ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై నూతన ప్రెస్ క్లబ్ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే గోరంట్ల, ఎంపీపీ లు స్థల కేటాయింపునకు సానుకూలంగా స్పందించారు. అక్కడే ఉన్న తాహిల్దార్ సునీల్ కుమార్ కు తగిన స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే గోరంట్ల ఆదేశించారు. పాత్రికేయుల సమస్యలపై వేగంగా స్పందించిన నాయకులకు ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపింది.



# మాజీ సర్పంచ్ అన్నందేవుల కుటుంబ సభ్యులకు పలువురి పరామర్శ.



కడియం

ఇటీవల మరణించిన కడియం మండలం మాధవరాయుడుపాలెం మాజీ సర్పంచ్ అన్నందేవుల వెంకటస్వామి(84) కుటుంబ సభ్యులను సోమవారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. దివంగత అన్నందేవుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సర్పంచ్ గా ఆయన గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కందుల దుర్గేష్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి, ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, అన్నందేవుల వీరవెంకట సత్యనారాయణ (చంటి), వెలుగుబంటి నాని, అన్నందేవుల వీరభద్రరావు, గొల్లపల్లి వెంకటేశ్వరరావు, గట్టి నరసయ్య, పుల్లా రామారావు, పాఠంశెట్టి రవి, గాజుల రత్తయ్య, ధర్మసుల శివ, వట్టికూటి దత్తుడు, నాగిరెడ్డి రామకృష్ణ, పాతూరి రాజేష్ తదితరులు ఉన్నారు.

# దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు

## సీఐ ఫిరోజ్, ఎస్సై సుమన్ ను అభినందించిన డిఎస్పి శ్రీధర్



కావలి,

నెల్లూరు జిల్లా... కావలి లో ఈనెల 23న పూనూరు వారి వీధి హైమావతమ్మ రైస్ మిల్లు వద్ద జరిగిన దొంగతనం కేసులో ఇద్దరి నిందితులను అరెస్టు చేశామని కావలి డిఎస్పి శ్రీధర్ చెప్పారు. ఆదివారం డిఎస్పి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. డిఎస్పి శ్రీధర్ తెలిపిన వివరాల మేరకు మద్దురుపాడు టిడ్కో గృహానికి చెందిన సాలేటి లక్ష్మణరావు, పట్టణంలోని గట్టుపల్లి వీధికి చెందిన దేవరకొండ ప్రేమ్ కుమార్, మరో ఇద్దరితో కలిసి ఈ దొంగతనానికి పాల్పడుతున్నట్లు తెలిపారు. ఒకటో పట్టణ సీఐ ఫిరోజ్, ఎస్సై సుమన్ వారి బృందం తో కలసి హిందూ స్మశాన వాటిక వద్ద అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 160 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలిస్తున్నట్లుగా డీఎస్పీ వెల్లడించారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను కూడా త్వరలోనే పట్టుకుంటామని డిఎస్పి చెప్పారు. ఈ కేసును త్వరగా చేదించిన సీఐ ఫిరోజ్ ఎస్ఐ సుమన్ వారి సిబ్బందిని అభినందిస్తూ వీరికి జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల మీదుగా రివార్డ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# శెట్టిబలిజల ఐక్యత పెరగాలి

ఆలమూరు, శెట్టిబలిజల ఐక్యతకు, విద్యాభివృద్ధికి అహర్నిశం కృషి చేసిన మహనీయులు దొమ్మేటి వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయమని శెట్టిబలిజ నాయకులు కొనియాడారు. ఈ నెల 23వ తేదీన జరగనున్న ఆయన జయంతి వేడుకలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సోమవారం కొత్తూరు సెంటర్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తూ శెట్టిబలిజల ఐక్యత వర్ధిల్లాలని నినదించారు. శెట్టిబలిజల జాతి పితామహునిగా సామాజిక ఉద్యమకారునిగా గుర్తింపు పొందిన దొమ్మేటి బాటలో శెట్టిబలిజ సామాజిక వర్గీయులంతా పయనించాలన్నారు. చింతలూరులో దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహ ఏర్పాటుకు సహకారం అందిస్తానని రాష్ట్ర శెట్టిబలిజ, గౌడ, ఈడిగ, శ్రీశయన, యాత, సిగిడి, గాండ్ల, గౌడ్ కార్పోరేషన్ మాజీ అధ్యక్షులు పాలిక శ్రీను తెలిపారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఆయనకు కృత్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో శెట్టిబలిజ యువత పాల్గొన్నారు.

# బాలకృష్ణ దంపతులకు తొలి ఇన్విటేషన్ అందించిన నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి దంపతులు



కావలి, ;

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మీద ఉండే అభిమానాన్ని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మరోసారి చాటుకున్నారు.. తన కుమారుడి వివాహానికి రావాలంటూ తొలి ఆహ్వాన పత్రికను బాలకృష్ణ దంపతులకు అందజేశారు.. హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ లో ఉన్న బాలకృష్ణ నివాసానికి సోమవారం ఉదయం కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆయన సతీమణి సంధ్య వెళ్లారు.. వారిని బాలకృష్ణ, ఆయన సతీమణి వసుంధర ఆప్యాయంగా పలకరించారు.. ఈ సందర్భంగా తన కుమారుడు "ప్రజయి సేనా రెడ్డి" వివాహానికి హాజరు కావాలని కోరారు.. దగ్గరుండి వివాహం జరిపించాలని తొలి ఆహ్వాన పత్రికను అందించారు.

# మాతృవియోగంతో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్ట్

కడియం



యండమూరి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను సోమవారం రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి పరామర్శించారు. ముందుగా శ్రీనివాస్ మాతృమూర్తి యండమూరి పార్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ మరియు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే కడియం పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ మాన్ గా సేవలందించి ఇటీవలే మరణించిన ముత్తాబత్తుల ఏసుదాసు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో కడియం మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని, జల్ది కృపారావు, చిలుకూరి ప్రభ, తదితరులు పాల్గొన్నారు.